# సురాజ్యం

## ఉద్యమ పత్రిక

2012 సెప్టెంబర్ 16 -30

3



### గాంధీజీ దృష్టిలో 7 మహా పాపాలు

- విలువలు లేని రాజకీయం
- శ్రమ లేని సంపద
- నీతిలేని వ్యాపారం
- శీలసంపద లేని విజ్ఞానం
- మానవత్వం లేని శాస్త్రం
- ఆత్మసాక్షి లేని ఆనందం
- త్యాగనిరతి లేని ఆరాధన

### సురాజ్యంలో కొత్త విలువలు

- విలువలు గల రాజకీయం
- శ్రమతో కూడిన సంపద
- నీతి గల వ్యాపారం
- శీలసంపద గల విజ్ఞానం
- మానవత్వం గల శాస్త్రం
- ఆత్మసాక్షి గల ఆనందం
- త్యాగనిరతి గల ఆరాధన

## సురాజ్యం కోసం ఉద్యమిద్దాం
## గాంధీజీ కలలను సాకారం చేద్దాం

# ప్రజా ఉద్యమంగా సురాజ్యం

సుపరిపాలనకు సురాజ్య ఉద్యమం రాష్ట్రంలో ప్రారంభమైంది. ఆగస్టు9న సురాజ్య ఉద్యమ నగార మోగింది. వివిధ పట్టణాలలో దాదాపు 60 రౌండ్ టేబుల్ సమావేశాలు జరిగాయి. పురప్రముఖులు, విద్యాసంస్థలు, పౌరసమాజ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, వివిధ రాజకీయ పక్షాల నేతలు సురాజ్య ఉద్యమంలో భాగస్వాములవుతున్నారు. సురాజ్య ఉద్యమ కమిటీలలో సభ్యులుగా చేరి నాయకత్వం అందించడానికి ముందుకు వస్తున్నారు. మన కోసం - మన దేశం కోసం సురాజ్య ఉద్యమం తక్షణ అవసరంగా ఎలుగెత్తి చాటుతున్నారు. ఇంత మందిని ఆకర్షించడం ఈ ఉద్యమం సాధించిన తొలివిజయం. నిస్సందేహంగా సురాజ్య ఉద్యమానికి బలమైన తొలి అడుగుపడింది.

ఒక ఉద్యమం విజయవంతం కావాలంటే దానికి నిర్దిష్టమైన లక్ష్యాలు వుండాలి. అవి జనజీవనాన్ని ప్రభావితం చేసేవిగా వుండాలి. సురాజ్య ఉద్యమానికి అలాంటి స్పష్టమైన లక్ష్యాలు వున్నాయి. అందరికీ ఎదిగే అవకాశాలు కల్పించడం ద్వారా మానవాభివృద్ధినీ స్వతంత్ర జీవనాన్ని సుసాధ్యం చెయ్యాలన్నదే సురాజ్యం ప్రధాన లక్ష్యం. దీనితో పాటు మెరుగైన జీవనానికి మన ఊళ్లో మంచి వసతులు పొందడానికి స్థానిక ప్రభుత్వాల సాధికారత, ప్రజల సొమ్ము వారి అవసరాల కోసం వారి కళ్లముందు ఖర్చుచేసే పద్ధతికోసం వెరసి ఇంటిముందు ప్రభుత్వం కంటి ముందు పాలన సాధించడం మరో లక్ష్యం.

ప్రభుత్వ సేవలను ప్రజలు హక్కుగా పొందడానికి సిటిజన్స్ ఛార్టర్లకు చట్టబద్ధతనిచ్చే పౌరసేవల హక్కు చట్టాన్ని సాధించడం, అవినీతి భరతం పట్టే కొత్త లోకాయుక్త చట్టం సాధించడం సురాజ్య లక్ష్యాలు. మంచి పాలనకు మంచి ఎన్నికల వ్యవస్థ వుండాలని, దామాషా పద్ధతి ఎన్నికల వ్యవస్థ కోసం కృషి చెయ్యడం మరో లక్ష్యం.

ఇందులో ఎన్నికల వ్యవస్థ దేశంలో సాధించాల్సిన సమస్య. మిగిలినవన్నీ ఈ రాష్ట్రంలో సాధించ గలిగినవి. చాలా రాష్ట్రాలు ఈ దిశగా అడుగులు వేస్తున్నాయి.

సురాజ్య ఉద్యమానికి నిర్దిష్ట లక్ష్యాలు ఉన్నాయి. నాయకత్వం అందించగల సురాజ్య కమిటీలు వున్నాయి. ఇప్పుడు కావలసింది విస్తృతంగా ప్రచారం చెయ్యగల సుశిక్షితులైన వలంటీర్లు, సారధులు. వీరి ద్వారానే ఈ లక్ష్యాలను ప్రజల దగ్గరకు తీసుకుపోవాలి. జనజీవనాన్ని మార్చే ప్రజా ఉద్యమంగా దీనిని నిర్వహించాలి.

సురాజ్య ఉద్యమ లక్ష్యాల చుట్టూ స్థానిక కార్యక్రమాలను రూపొందించు కోవాలి. ప్రజాచైతన్యాన్ని నిరంతరం పెంచే విధంగా ప్రజల భాగస్వామ్యంతో సురాజ్య ఉద్యమం సాగించాలి. ■

# సురాజ్య ఉద్యమం

## రాష్ట్ర సారధ్యసంఘం సమావేశం

## భవిష్యత్ కార్యక్రమాలు

సెప్టెంబర్ 22
2012

సురాజ్య ఉద్యమ రాష్ట్ర సారధ్యసంఘ సమావేశం సెప్టెంబర్ 22, 2012 హైదరాబాద్‌లో జరిగింది. సురాజ్య ఉద్యమం ఇప్పటికే రాష్ట్రంలో వివిధ పట్టణాలలో 50 రౌండ్‌టేబుల్ సమావేశాలు నిర్వహించి పట్టణ కమిటీలు ఏర్పడ్డాయి. ఈ రౌండ్‌టేబుల్స్ విశాల ప్రాతిపదికన జరిగాయి. ఉద్యమ స్ఫూర్తితో కృషి చేసిన వారికి, పాలుపంచుకున్న వారందరికి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నాం. సురాజ్య ఉద్యమాన్ని కొన సాగించడానికి సారధ్య సంఘం రూపొందించిన కార్యక్రమాలను ఎక్కడికక్కడ నిర్వహించు కోవాల్సినదిగా కోరుతున్నాం.



### భవిష్యత్ కార్యక్రమాలు

### I. అక్టోబరు 2 వరకు... పట్టణస్థాయిలో

**అక్టోబరు 1 :** అన్ని విద్యాసంస్థలలో ఎక్కడికక్కడ విద్యార్థులతో సురాజ్య ప్రతిజ్ఞ – జాతీయ గీతాలాపన

**అక్టోబరు 2 :** పట్టణ సురాజ్య కమిటీల ఆధ్వర్యంలో సామూహిక సత్యాగ్రహం (నిరాహార దీక్ష కాదు) ఉదయం 10 గం॥ నుండి మూడు, నాలుగు గంటలపాటు వివిధ సంస్థలు, విద్యార్థులు, పురప్రముఖులు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సురాజ్య ఉద్యమం అందరిదీ అన్న రీతిలో అందరితో సందేశాలు ఇప్పించేవిధంగా నిర్వహించాలి.

### రాష్ట్ర స్థాయిలో

- సురాజ్య ఉద్యమ రౌండ్‌టేబుల్స్‌ను ఇతర పట్టణాలకు విస్తరింపజెయ్యడం.
- అక్టోబరు 1, 2 తేదీల కార్యక్రమాలకు పత్రికల ద్వారా, ఛానళ్లద్వారా ప్రచారం.
- సురాజ్య ఉద్యమ లక్ష్యాలు వివరించగల పట్టణస్థాయి రిసోర్స్ బృందాలను గుర్తించడం.

### II. అక్టోబరు 5 నుండి 31 వరకు పట్టణస్థాయిలో....

1. కొత్తపట్టణాలలో రౌండ్‌టేబుల్ సమావేశాల కొనసాగింపు.
2. అన్ని చోట్ల పట్టణస్థాయి సురాజ్య కమిటీల ఏర్పాటు.
3. అన్ని విద్యాసంస్థలు, స్వచ్ఛందసంస్థల ఆధ్వర్యంలో సభలు–సమావేశాలు, చర్చాగోష్ఠులు.
4. వలంటీర్ల నమోదు – ఒకరోజు స్థానిక శిక్షణ.
5. స్థానిక కార్యకలాపాల కోసం సురాజ్య ఉద్యమ నిధి.

### రాష్ట్రస్థాయిలో

- అక్టోబరు 21 – పట్టణ సురాజ్య ఉద్యమ కమిటీలతో రాష్ట్రస్థాయి సదస్సు.
- సురాజ్య ఉద్యమ డిమాండ్ల ప్రకటన.
- నవంబరు – డిసెంబరు 9 వరకు కార్యకలాపాల ప్రకటన.
- కోటి మందికి సురాజ్య ఉద్యమ ప్రచార కార్యక్రమ వివరాల ప్రకటన.
- పత్రికలు, ఛానళ్లలో ప్రచారం.
- పట్టణస్థాయి రిసోర్స్ బృందాలకు వర్క్‌షాపులు. ■

# నీతివంతమైన పాలన కోసం ఉద్యమం

## రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి కాకి మాధవరావు




### చీరాలలో రౌండ్‌టేబుల్

అవినీతిలేని పాలన, అందరికీ ఎదిగే అవకాశాలు కల్పించడం కోసం చేపడుతున్న సురాజ్య ఉద్యమానికి అన్ని వర్గాల ప్రజలు మద్దతునివ్వాలని విశ్రాంత రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కాకి మాధవరావు పిలుపునిచ్చారు. లోక్‌సత్తా ఉద్యమ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక సాయికృష్ణ రెసిడెన్సీలో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన మాధవరావు మాట్లాడుతూ పుట్టిన ప్రతి బిడ్డకు డబ్బు, కులం, మతం వంటి అంశాలతో నిమిత్తం లేకుండా మంచి ప్రమాణాలతో విద్య ఉన్నత అవకాశాలు కల్పించాలన్నారు. స్థానిక సంస్థలకు అధికారాలు ఉండాలని తెలిపారు. సమాజంలో అన్ని స్థాయిలలో పేరుకుపోయిన అవినీతి తొలగాలంటే ప్రజలు చైతన్యవంతులై పోరాడాలన్నారు. దామాషా పద్ధతిలో ఎన్నికలు నిర్వహించడం వల్ల ఎన్నికల్లో ప్రలోభాలను నిరోధించవచ్చునని చెప్పారు. లోక్‌సత్తా జిల్లా అధ్యక్షుడు అల్లు శివరవేష్‌రెడ్డి మాట్లాడుతూ అవినీతిని నిర్మూలించి అందరికి సమానావకాశాలు కల్పించేందుకే లోక్‌సత్తా పోరాడుతుందని చెప్పారు. సమావేశానికి దాసరి ఇమ్మానియేల్ సమన్వయకర్తగా వ్యవహరించారు. కార్యక్రమంలో జి.గంగాధరరావు, కాకరపర్తి వెంకటేశ్వర్లు, సురేష్, యాతం ఆనందరావు, యడం రవి, జయరామిరెడ్డి, రత్నకుమార్, బెజ్జం విజయకుమార్, టీ.లక్ష్మీప్రసాద్, జయపాల్, గూడూరి శివరామప్రసాద్, కట్టా కృపావర్ధన్, ఎన్.ప్రభుదాసు, వెంకటేశ్వరు, ఊటూకూరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలన ప్రజల హక్కు

## సురాజ్య ఉద్యమ కన్వీనర్ డా॥ జయప్రకాష్ నారాయణ్

### మల్కాజ్‌గిరిలో రౌండ్‌టేబుల్



సుపరిపాలన పౌరుల హక్కు అని లోక్‌సత్తా అధినేత, ఎమ్మెల్యే జయప్రకాష్‌నారాయణ్ అన్నారు. మల్కాజిగిరి ఈస్టు ఆనంద్‌బాగ్‌లోని గజానన ఫంక్షన్ హాలులో నియోజకవర్గ ఇన్‌చార్జి దిలీప్ శంకరరెడ్డి అధ్యక్షతన రౌండ్‌టేబుల్ జరిగింది. ఈ సందర్భంగా హాజరైన ప్రజల లేవనెత్తిన పలుఅంశాల పై విపులంగా చర్చించి జేపీ తగిన సూచనలు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతు ప్రతి ఒక్కరు లోక్‌సత్తా సురాజ్య ఉద్యమంలో భాగస్వాములు కావాలి ఆయన కోరారు.

# సుపరిపాలన కోసమే సురాజ్య ఉద్యమం

## మాజీ ఎంపీ సోలిపేట రామచంద్రారెడ్డి



## నరసరావుపేటలో రౌండ్‌టేబుల్

దేశంలో అవినీతికి తావులేని సుపరిపాలన కోసం సురాజ్య ఉద్యమం ప్రారంభించామని ఉద్యమ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు డి.వి.వి.యస్.వర్మ అన్నారు. స్థానిక ఎన్.జి.ఒ.హోంలో సురాజ్య ఉద్యమం రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎన్.రామచంద్రారెడ్డి మాట్లాడుతూ 73,74 రాజ్యాంగ సవరణ బిల్లులు రాజీవ్‌గాంధీ హయాంలో ఆమోదం పొందాయని, వీటి స్ఫూర్తితో కేరళ, పశ్చిమ బెంగాల్‌లో 29 అంశాలు స్థానిక సంస్థలకు బదిలీ అయ్యామని తెలిపారు. మన రాష్ట్రంలో పది అంశాలు మాత్రమే బదిలీ అయ్యాయని, అవి కూడా నామమాత్రంగా అమలు జరుగుతున్నాయని చెప్పారు. డి.ఆర్.డి.ఎ. అనేది ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా లేదని, జిల్లా పరిషత్‌లో దీనిని విలీనం చేశారన్నారు. పంచాయతీలు, మండలాలు, జిల్లా పరిషత్‌లు తొలగించి గ్రామ, మండల, జిల్లా ప్రభుత్వాలు మార్చాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థల్లో పెను మార్పుల కోసం ప్రజాభిప్రాయ సేకరణ, కీలక సన్నాహక కమిటీ కన్వీనర్ నిర్మలా బోసు, బి.జె.పి. నాయకులు రాము, రంగస్థల అధ్యక్షులు వెంకట్రావు, ఇ.ఎం.స్వామి, అశోక్‌బాబు, కోటిరెడ్డి, మాజేటి వెంకటేష్, కొల్లి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు. పట్టణ సురాజ్య ఉద్యమ కమిటీని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అధ్యక్షులుగా నిర్మలాబోసు, కన్వీనర్‌గా ఎన్.గోవిందరావు, కోశాధికారిగా చలమయ్య, సభ్యులుగా ప్రసన్నకుమార్, కనకరత్నం, సుబ్బారెడ్డి, భాషా ఎన్నికయ్యారు.

# సురాజ్య సాధన కోసం విద్యార్థులు ప్రతిజ్ఞ



## నరసరావుపేట

సురాజ్య సాధనకోసం సాగిస్తున్న మరో స్వతంత్ర పోరాటంలో పాల్గొంటామని, అవినీతిని అంతం చేయడం కోసం కృషిచేస్తామని ఎనిమిది కళాశాలలకు చెందిన 6,500 మంది విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. సురాజ్య ఉద్యమ కమిటీ సభ్యులు మూడు బృందాలుగా పట్టణంలోని కృష్ణవేణి డిగ్రీ కళాశాల, శారద, వాసవీ, ఎడ్యుకేర్ జూనియర్ కళాశాలలు, విక్టరీ డిగ్రీ కళాశాల, భావనా అకాడమీ, స్వామి పాఠశాలలను సందర్శించి అవగాహన కల్పించి ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా కమిటీకి నూతనంగా ఎన్నికైన నాతాని శ్రీనివాస్, ఘంటా నిర్మలాబోస్, కోశాధికారి దాయల శ్రీనివాస్ మాట్లాడుతూ ఏంజిల్ టాకీస్ సెంటర్‌లో ఉదయం 9 గంటల నుండి జరిగే సురాజ్య ఉద్యమంలో విద్యార్థులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ నాతాని వెంకటేశ్వర్లు, మద్దుల నరేష్, శ్రీనివాసరెడ్డి, ఎస్ఎం షరీఫ్, నాసరయ్య, ఎలూరి ప్రసాదరావు, గురవయ్య, ఈదర గోపిచంద్ తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనకు సురాజ్య ఉద్యమం

## రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి కాకి మాధవరావు



సుపరిపాలన కోసం సురాజ్యఉద్యమం ప్రారంభించినట్లు విశ్రాంత రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కాకి మాధవరావు అన్నారు. చిలకలూరిపేట నన్నపనేని వెంకటరత్నం కల్యాణమండపంలో ప్రముఖుల బృందంతో జరిగిన సురాజ్య ఉద్యమ రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. పౌరులమైన అందరం స్వాతంత్ర్య ఫలాలను పూర్తిస్థాయిలో అందుకోలేని పరిస్థితిలో ఉన్నామన్నారు. నాడు స్వపరిపాలన కోసం స్వరాజ్య ఉద్యమం జరిగితే నేడు సుపరిపాలన కోసం సురాజ్య ఉద్యమం జరగాల్సిన అవశ్యకతను మాధవరావు వివరించారు.

### అన్ని సదుపాయాలు కల్పించడమే

సురాజ్య ఉద్యమ రాష్ట్ర నాయకులు డి.వి.వి.యస్.వర్మ మాట్లాడుతూ సురాజ్యం అంటే ఉన్నవాళ్ల పిల్లలకి, లేని వాళ్ల పిల్లలకి ఒకే తరహా చదువు, ప్రజలందరికీ ఒకే తరహా వైద్యసేవలు, యువతకు ఉపాధినిచ్చే నైపుణ్యాలు, రైతులకు లాభసాటి వ్యవసాయం, పేదలకు జీవనభద్రత, అందరికీ గృహ వసతి, సురక్షిత నీరు, మరుగుదొడ్లు, కోతలు లేని విద్యుత్తు అందించడమేన్నారు. ప్రస్తుత ఎన్నికల విధానం లోపభూయిష్టంగా మారిందన్నారు. రాజ్యసభ మాజీ సభ్యులు సోలిపేట రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రస్థాయి నుంచి

### చిలకలూరిపేటలో రౌండ్‌టేబుల్

గ్రామస్థాయి వరకు బలమైన అవినీతి నిరోధక, జవాబుదారీ వ్యవస్థను ఏర్పాటు చేయడం సురాజ్య ఉద్యమంలో భాగమన్నారు. ఈ సందర్భంగా ప్రముఖులు డాక్టర్ కొల్లా రాజమోహన్‌రావు, డాక్టర్ జంపని వెంకట్రాయుడు లంకా ఆదినారాయణరెడ్డి, మిరియాల రత్నకుమారి, పోపూరి సుబ్బారావు, బొల్లు శంకరరావు, లోక్‌సత్తా జిల్లా అధ్యక్షులు రామ్మూర్తి, నియోజకవర్గ కన్వీనర్ మాదాసు భానుప్రసాద్, పద్మారాణి, దుర్గాదేవి, తదితరులు సురాజ్య ఉద్యమంలో భాగంగా పలు సూచనలు, సలహాలు చేశారు. కార్యక్రమంలో లోక్‌సత్తా నాయకులు మురికపూడి ప్రసాద్, అబ్దుల్‌జబ్బార్, సాధిక్, చంద్రమౌళి, వీరాంజనేయులు, నాగరాజు, ఖాధర్, కామినేని, అంజనేయులు, వెంకట్రావు, కమల్ పాల్గొన్నారు.

## పత్తికొండలో సురాజ్య ఉద్యమ కమిటీ

అవినీతి అంతానికి లోక్‌సత్తా ఏర్పాటు చేసిన సురాజ్య ఉద్యమం నూతన కమిటీని ఎన్నుకున్నట్లు లోక్‌సత్తా నాయకులు ఆనందాచారి తెలిపారు. కమిటీ గౌరవ అధ్యక్షులుగా యుటిఎఫ్ హనుమంతనాయుడు, గౌరవ సలహాదారుడు టిడిపి ఎస్‌సి సెల్ జిల్లా నాయకులు తిరుపాలు, ఎస్‌టియు నాయకులు రామ్మోహన్‌రెడ్డి అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా ఎంబర్డ్స్ అధ్యక్షులు ఎం.అశోక్ కుమార్‌లతో పాటు సుభాష్‌చంద్ర, అడ్వకేట్ వీరన్న, బాషా, శ్రీనివాసులు, నాగేంద్ర తదితరులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ప్రసాద్, శ్రీనివాసులు, మాధవరెడ్డి, రామ్మోహన్, రాము, రంగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఓటుకు నోటు సంస్కృతి మారాలి

## ఎన్.ఎ.పి.యమ్. నాయకులు రామకృష్ణంరాజు



ధర్మవరంలో రౌండ్‌టేబుల్

అవినీతి మూలాలు రాజకీయాల్లో ఉంటున్నాయని, ఓటుకు నోటు, మద్యం ఇచ్చే సంస్కృతి మారాలని రాష్ట్ర సురాజ్య ఉద్యమ కమిటీ సభ్యులు రామకృష్ణంరాజు అన్నారు. ధర్మవరంలో సురాజ్య ఉద్యమంపై రౌండ్‌టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో లోక్‌సత్తా నాయకులు ఓంకార్, బసవంత్, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనాథ్, మహిళా జిల్లా అధ్యక్షురాలు సరస్వతి, జగ్జీవన్, మధనరామాంజనేయులు, చింతాశీన, వెంకటేశులు, చలపతి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ శామ్యూల్, మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి పాల్గొన్నారు. సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతూ సురాజ్య ఉద్యమాన్ని పార్టీలకతీతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలని అధినేత జయప్రకాష్ నారాయణ్ ప్రవేశపెట్టారన్నారు. దేశంలో అవినీతి రహిత సమాజనిర్మాణమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో లోక్‌సత్తా నాయకులు కుంచపు లక్ష్మీనారాయణ, పుట్టపర్తి నాయకులు రెడ్డప్ప, రమేష్ పాల్గొన్నారు.

# మెరుగైన సమాజం కోసం ఉద్యమం

## లోక్‌సత్తా రాష్ట్ర మాజీ కార్యదర్శి బండారి అంకయ్య



కరీంనగర్‌లో రౌండ్‌టేబుల్

స్వరాజ్యం కాస్త అవినీతి పాలకులు, అధికారుల పుణ్యమా అని స్వాహారాజ్యంగా మారిందని, పిల్లల బంగారు భవిష్యత్ కోసం దాన్ని సురాజ్యంగా మార్చేందుకు ప్రజలందరు కలిసిరావాలని లోక్‌సత్తా ఉద్యమ సంస్థ నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు విజ్ఞప్తి చేశారు. లోక్‌సత్తా రాష్ట్ర మాజీ కార్యదర్శి బండారి అంకయ్య మాట్లాడుతూ పార్టీల్లో ప్రజాస్వామ్యంగా అదృశ్యమై, కుటుంబవ్యవస్థలుగా మారాయని, నోటుకు ఓటును అమ్ముకుంటే దేశం ఇంకా నాశనమవుతుందని అన్నారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎన్.శ్రీనివాస్, రాజమౌళి మాట్లాడుతూ అవినీతిపరుల ఆస్తుల్ని జప్తు చేస్తే దేశంలో లోటు బడ్జెట్, నిరుద్యోగం ఉండదని అన్నారు. పాలనా సంస్కరణలకు, పౌర సేవల్ని ప్రాథమిక హక్కుగా గుర్తించాలని కోరారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో నిజాయితీగా పనిచేస్తున్న ఉద్యోగుల్ని సన్మానించాలని సూచించారు. జిల్లాలోని అన్ని కళాశాలల్లో చైతన్య సదస్సులు నిర్వహిస్తామని అన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యుడు బెల్లి రాజయ్య జిల్లా ఉపాధ్యక్షుడు పందిల్ల శంకర్ మాట్లాడుతూ ఈ సదస్సులో బాధ్యులు గంగారావు, చంద్రప్రకాభాకర్, అంజన్‌రావు, శ్రీహరి అంజయ్య జయంత్, పురుషోత్తం, వెంకటేశ్వర్‌రావు, ముజఫర్, రామచంద్రారెడ్డి, లక్ష్మణ్‌కుమార్, మునీర్, 50 మంది ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# అవినీతి రహిత పాలనే సురాజ్య లక్ష్యం

## లోక్‌సత్తా నాయకులు వైడీ రామారావు



తణుకులో రౌండ్‌టేబుల్

అవినీతి రహిత పాలన కోసం లోక్‌సత్తా ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమమే సురాజ్యమని లోక్‌సత్తా నాయకులు వైడీ రామారావు అన్నారు. క్విట్ ఇండియా ఉద్యమం ఆగస్టు 9 నుంచి అంతర్జాతీయ దినోత్సవం డిశంబరు 9 వరకు తలపెట్టిన సురాజ్య ఉద్యమ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌లో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశం లో మాట్లాడారు.

సురాజ్య ఉద్యమ రౌండ్‌టేబుల్‌లో విద్యావేత్తలు, వైద్యులు, ప్రముఖులు, న్యాయవాదులు, రాజకీయ నాయకులు తమ సూచనలు వెల్లడించారు. కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు చిట్టూరి వెంకటేశ్వర్‌రావు, లయన్స్ క్లబ్ కార్యదర్శి గోకరాజు సత్యనారాయణ, డా॥ వెంకటరాజు, డా॥ హుస్సేన్, డా॥ వసుంధర, డా॥ రమేష్, డా॥ ఆనంద్, ప్రముఖ రచయిత రసరాజు, కృష్ణమూర్తి, ప్రొ॥ కుమారస్వామి, నాదెండ్ల రామకృష్ణ, ఐఎంఎ అధ్యక్ష, కార్యదర్శులు వైద్యులు ఎన్. శ్రీహరి, పి. రామచంద్రరావు, న్యాయవాదులు ఎం. రాజశేఖర్, ఐ.కిరణ్మయి, ఎన్. రామకృష్ణ, వెంకటరత్నం, జిల్లా అధ్యక్షులు గొట్టిముక్కల జానకీ రామరాజు, మాచిరాజు, పట్టణ అధ్యక్షులు వంకా రామదాసు, కన్వీనర్ ఎంఎస్‌కే చైతన్య, కార్యదర్శి కస్తూరి, అత్తిలి, ఇరగవరం మండల అధ్యక్షులు పోలవరపు సత్యనారాయణ, కృష్ణ, ఆదిత్యం, టి.శివశంకర్, కదలి సాయి రాజా, సభ్యులు మల్లిక, దేవి, తోట భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ దినోత్సవంలో సురాజ్యం

## మహిళాసత్తా నేత సరళకుమారి




విజయవాడ

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా లయన్స్‌క్లబ్ విజయవాడ లోక్‌సత్తాల సంయుక్త ఆధ్వర్యంలో స్వాహారాజ్యం కాదు సురాజ్య నా పౌరహక్కు అన్న నినాదాన్ని ఉపాధ్యాయులుగా జాతిని మీరు ఏ విధంగా జాగృతం చేస్తారన్న అంశంపై ఉపాధ్యాయులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. సెప్టెంబర్ 5వ తేదీన స్థానిక ఐడియల్ పబ్లిక్ స్కూల్ డైరక్టర్ వి. సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన సభలో దుర్గాతేజ (లయన్స్ క్లబ్) లోక్‌సత్తా మహిళానేతలు పి. సరళకుమారి, వి. శ్రీదేవి, కె. రాధ, కనకవల్లి, పద్మావతి, వెంకటలక్ష్మి, ఉపాధ్యాయులు కె. పద్మావతి, వరలక్ష్మి, సాయుధ, విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలన కోసమే సురాజ్య ఉద్యమం

## లోక్‌సత్తా నాయకులు వైడీ రామారావు




ఎందరో త్యాగధనుల కృషి ఫలితంగా మనం సాధించుకున్న స్వరాజ్యం అనతి కాలంలోనే కొందరి స్వాహారాజ్యంగా మారిందని అందువలన సుపరిపాలన కోసమే సురాజ్య ఉద్యమం అనివార్యమైందని లోక్‌సత్తా నాయకులు వై.డి.రామారావు అన్నారు. స్థానిక అంబేద్కర్ విజ్ఞాన్ మందిర్‌లో యువసత్తా రాష్ట్ర ఉపాధ్యక్షులు పంచాది రాంబాబు అధ్యక్షతన యువ రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. డబ్బుతో నిమిత్తం లేకుండా పేదలందరికీ నాణ్యమైన వైద్యం, నైపుణ్యంతో యువతను తీర్చిదిద్దుట, రాయితీల బతుకు నుండి రైతులకు రైతులకు లాభసాటి వ్యవసాయంతో అందరికీ ఎదిగే ప్రమాణాలు స్వరాజ్యంతోనే సాధ్యమని రామారావు అన్నారు. యువసత్తా రాష్ట్ర అధ్యక్షులు పి.శివాజీ, లోక్‌సత్తా నాయకులు కొత్తకోట పోలినాయుడు, పి.సూర్యారావు, పి.జయచంద్ర, టి.లక్ష్మీపతి, జి.నర్సునాయుడు, ఎం.ప్రవీన్, పి.కృష్ణప్రసాద్, కె.మోహన్‌రావు, పి.రవికుమార్, సిహెచ్.పాపారావు, డి.గిరిబాబు, వి.మురళీ మోహన్, కె.చిన్నంనాయుడు, ఎల్.శాంతారావు, పి.రమణమూర్తి, కోశాధికారి, వి.అప్పరాజు, పెద్ద సంఖ్యలో యువతీ, యువకులు పాల్గొన్నారు.

**శ్రీకాకుళంలో రౌండ్‌టేబుల్**

# అవినీతిలేని పాలనతోనే సుపరిపాలన సాధ్యం

అవినీతి రహిత సమాజ స్థాపనతోనే సుపరిపాలన సాధ్యమని రాయదుర్గం లోక్‌సత్తా నాయకులు బి.బాబు అభిప్రాయపడ్డారు. మండలంలోని డి.కొండాపురం గ్రామంలో సురాజ్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పంచాయితీ సర్పంచుల పాలన లేకపోవడంతో గ్రామపరిపాలన అధ్వానస్థితికి చేరిందని పేర్కొన్నారు. ప్రజలు జరుగుతున్న అవినీతి, అక్రమాలపై చైతన్యం చెంది సురాజ్య పాలనకు నాంది పలకాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, తిప్పేస్వామి, అబ్దుల్లా, రాజకుమార్, వన్నూరుస్వామి, దాదు, పాలయ్యలు పాల్గొన్నారు.




**రాయదుర్గం**


# ప్రజా చైతన్యంతోనే సుపరిపాలన

## రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి కాకి మాధవరావు

### వనపర్తిలో రౌండ్‌టేబుల్

రాజకీయపార్టీలు ప్రజాసంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తున్నాయని, దేశం, రాష్ట్రంలో స్వాహాపాలన రాజ్యమేలుతుందని రాష్ట్రప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర సురాజ్య ఉద్యమ కమిటీ సభ్యులు కాకి మాధవరావు ఆవేదన వ్యక్తంచేశారు. ప్రజలచేతికి అధికారం దక్కాలంటే పాలన వికేంద్రీ కరణ జరగాలని అన్నారు. పట్టణంలోని వివేకానంద ఆడిటోరియం లో సురాజ్య ఉద్యమ కమిటీ, వైబీఐల ఆధ్వర్యంలో 'సురాజ్యం' రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. యువతకు మంచి భవిష్యత్ ఇస్తూ చదువుకు తగ్గ నైపుణ్యాలు, ఉపాధి అవకాశాలు చూపించాలని అన్నారు.

సిటిజన్ చార్టలో నియమాలను అమలుచేసి హక్కుగా సేవలు పొందేందుకు చట్టబద్ధత కల్పించాలన్నారు. అందుకే రాష్ట్రంలోని పౌరసమాజం, పాత్రికేయులు, ప్రభుత్వాధికారులు, మేధావులమంతా కలిసి సురాజ్య ఉద్యమ కమిటీ ద్వారా ప్రజలను చైతన్యవంతం చేస్తున్నామన్నారు. ఎన్నికల వ్యవస్థ ప్రస్తుతం డబ్బు సంచుల చుట్టూ తిరుగుతుందని, ఈ వ్యవస్థను రూపుమాపాలంటే దామాషా పద్ధతిన ఎన్నికలు నిర్వహించాలని లోక్‌సత్తా నాయకులు కె.గీతామూర్తి కోరారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు మురళీధర్, డా॥ బాలక్రిష్ణయ్య మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్, ప్రముఖ వైద్యులు భూపేష్‌కుమార్, లోక్‌సత్తా నాయకులు రవీందర్, తెలుగుభాష సంరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు నారాయణరెడ్డి, సీపీఎం డివిజన్ కార్యదర్శి పుట్టా ఆంజనేయులు, పట్టణ కార్యదర్శి మండ్ల రాజు, కేవీపీఎస్ కిరణ్‌కుమార్ టీడీపీ వాకిటి శ్రీధర్ తదితరులు హాజరయ్యారు. వ్యాఖ్యాతగా డీవివిఎస్ నారాయణ వ్యవహరించగా వైబీఐ నాయకులు రాఘవేందర్, సందీప్, చీర్ల తేజ, రాజ్‌కుమార్, వంశీ పాల్గొన్నారు.



# రాజకీయాలకు అతీతంగా సురాజ్య ఉద్యమం

## లోక్‌సత్తా నాయకులు భీశెట్టి బాబ్జీ

### రాజమండ్రిలో రౌండ్‌టేబుల్

సురాజ్య ఉద్యమ రౌండ్‌టేబుల్ సమావేశం డాక్టర్ వి.వి.రామారావు అధ్యక్షతన స్థానిక ఎన్.జి.ఓ హోంలో జరిగింది. శ్రీ రాజగోపాల్ స్వాగతం పలికారు. ఉద్యమ లక్ష్యాలపై శ్రీరామచంద్ర మూర్తి పవర్ పాయింట్ ప్రజంటేషన్ చేసారు.

లోక్‌సత్తా నాయకులు భీశెట్టి బాబ్జీగారు ఉద్యమ నేపధ్యాన్ని, ఆవశ్యకతని వివరించారు. అందరికీ ఎదిగే అవకాశాల కోసం సుపారిపాలన కోసం సురాజ్య ఉద్యమాన్ని రాజకీయాలకు అతీతంగా సాగించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా ఉద్యమ బాధ్యులలో ఒకరిగా లోక్‌సత్తా ఉద్యమ సంస్థ అధ్యక్షులు ఉప్పులపాటి మాచిరాజు మాట్లాడుతూ సుపరిపాలన లక్ష్యంగా, అవినీతి రహిత రాజ్యం సాధిద్దామని కోరారు.

ఈ కార్యక్రమంలో పట్టణంలోని పలువురు ప్రముఖులు శ్రీరాజేశ్వరరావు, శ్రీరామకృష్ణ, డాక్టర్ చేబ్రోలు శేషగిరిరావు, జే.కాళేశ్వరరావు (సిఐ), కృష్ణంరాజు (లెక్చరర్), ఈదర వీర్రాజు (టీచర్), డాక్టర్ టి.ఎస్.ఆర్. మూర్తి, పసల భీమన్న (రిటైర్డ్ డిఈఓ), సూర్యప్రభ, డాక్టర్ బి.వి.ఎన్.మూర్తి, జి.వి.నారాయణరావు (సీనియర్ సిపిఐ నాయకులు) సీతారం రత్తయ్య డాక్టర్ పాలడుగు చంద్రమౌళి (సీనియర్ లోక్‌సత్తా సభ్యులు) డి.ప్రసాదరెడ్డి, నగేష్ కుమార్, కరుణాకర్ (లోక్‌సత్తా లోని మంచి ప్రసంగికుడు), ఉమాబాబు, భావన రుషి, బొమ్మన రాజకుమార్(వైఎస్ఆర్‌సిపి), తదితర పురపౌరులు పాల్గొన్నారు.

---

# నాడు స్వరాజ్యం జన్మహక్కు - నేడు సురాజ్యం పౌరహక్కు

## లోక్‌సత్తా నాయకులు బండారు రామ్మోహన్‌రావు

### నంద్యాలలో రౌండ్‌టేబుల్

ఓటు వేసేది మనం, పన్నులు కట్టేది మనం అందుకే ప్రజలే ప్రభువులు పాలకులు సేవకులే కావాలని నాడు స్వరాజ్య జన్మహక్కుని చాటితే నేడు సురాజ్యం మన పౌర హక్కుగా నినదించాలని లోక్‌సత్తా నాయకులు బండారు రామ్మెహన్‌రావు అన్నారు. నంద్యాల శోభ హోటల్ ఫంక్షన్‌హాల్‌లో సురాజ్య ఉద్యమ రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది.

అవినీతి మూలాలు రాజకీయాలలో వున్నాయని, ఓటుకు నోటు, మద్యం ఇచ్చి కోట్లు ఖర్చుపెట్టి ఓట్లుకొనుగోలు చేసే రాజకీయాలవల్లే అవినీతి పెరిగిపోయిందని ఆయన అన్నారు. కర్నూలు పట్టణ సురాజ్య కమిటీ అధ్యక్షులు బి.ఎన్.చెట్టి, లోక్‌సత్తా నాయకులు మజీద్ స్వాగతం పలికారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులు స్వచ్ఛంద సంస్థలు, డాక్టర్లు, లాయర్లు, కులసంఘాల నాయకులు సురాజ్య ఉద్యమంపై తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. టి.డి.పి.నాయకులు మాజీ మంత్రి ఎన్.ఎమ్.డి. ఫరూక్ మాట్లాడుతూ సురాజ్య ఉద్యమ లక్ష్యాల అమలుకు తన వంత కృషి చేస్తానన్నారు. సి.పి.ఎం. పార్టీ నాయకులు మస్తాన్‌వలీ, బి.జె.పి.నాయకులు తూము శివారెడ్డి, వై.యస్.ఆర్ కాంగ్రెస్ నాయకులు రమణయ్య గౌడ్, ప్రభృతులు సురాజ్య ఉద్యమానికి తోడ్పాటును ప్రకటించారు. నంద్యాలలోని కళాశాల యాజమాన్యల నుండి జి.రామకృష్ణారెడ్డి, ఇంతియాజ్, అక్బర్, డాక్టర్ రవికృష్ణ, డాక్టర్ శౌరెడ్డి, న్యాయవాదులు రామచంద్రరావు, శంకరయ్య, తమ తమ అభిప్రాయాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సురాజ్య అధ్యక్షుల రామకృష్ణారెడ్డి, లోక్‌సత్తా నాయకులు టి.ఆర్.జగన్నాధరెడ్డి, ఎం.ఓంకార్, కె.శంకర్ ఎమ్.వి. సత్యనారాయణ, ఎన్.ఎ.హమ్మద్, యువసత్తా ఎస్.పి.దాస్, పి.ఎన్.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాజమండ్రిలో రౌండ్‌టేబుల్



# నంద్యాలలో రౌండ్‌టేబుల్



# సుపరిపాలనే సురాజ్య ఉద్యమ ధ్యేయం

## సురాజ్య ఉద్యమ కన్వీనర్ డా॥ జయప్రకాష్ నారాయణ్



సుపరిపాలన సాధించటమే సురాజ్య ఉద్యమ ధ్యేయమని లోక్‌సత్తా అధినేత డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ అన్నారు. ఖమ్మంలోని జడ్పీ మీటింగ్ హాల్‌లో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదర్శవంతమైన ప్రభుత్వం కోసం ప్రజలను చైతన్య పరిచేందుకు సురాజ్య ఉద్యమం చేపట్టినట్లు చెప్పారు. రాజకీయాలకు అతీతంగా సాగిస్తున్న ఈ ఉద్యమానికి ప్రజల మద్దతు లభిస్తోందన్నారు. అన్ని పార్టీలకు చెందిన నేతలు విద్యార్థులు, మేధావులు సురాజ్య కమిటీల్లో చేరుతున్నారన్నారు. అవినీతిపరులకు కఠిన శిక్షలతో పాటు వారి అక్రమ సంపాదనను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్నారు. ప్రజా సేవలకు లంచాలు గుంజుతుండటం వల్ల డబ్బు పెట్టందే ఎటువంటి ప్రయోజనాలు పొందలేని దుస్థితి దాపురించిందన్నారు. అధికారంలో ఏ ప్రభుత్వం ఉన్నా... ఈ తరహా అవినీతి తొలగటం లేదన్నారు. ఎన్నికల్లో గెలిచేందుకు అభ్యర్థులు విపరీతంగా ఖర్చు చేస్తుండటం వల్లే గెలిచాక అక్రమంగా సంపాదిస్తున్నారన్నారు. ప్రభుత్వాలు స్థానిక సంస్థల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. ప్రజలకు సకాలంలో సేవలందింపని అధికారుల నుంచి ప్రజలకు రోజుకు వంద రూపాయల పరిహారం ఇప్పించేలా చట్టాలు చేయాలన్నారు.

### ఆదర్శ సమాజం లక్ష్యం కావాలి..

నీతివంతమైన ఆదర్శ సమాజ నిర్మాణం ప్రతీ ఒక్కరి లక్ష్యం కావాలని తెలుగురైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లమల వెంకటేశ్వర రావు అన్నారు.

ప్రభుత్వాల అవినీతి తారాస్థాయికి చేరటం వల్ల నేతల అక్రమ సంపాదన లక్షల కోట్లకు చేరిందని సీపీఎం జిల్లా నేత నున్నా

## ఖమ్మంలో రౌండ్‌టేబుల్

నాగేశ్వరరావు ఆరోపించారు. దోపిడి రహిత సమాజ సాధనకు మా వంతు సహకారం అందిస్తామన్నారు.

### యువ చైతన్యం ఎంతో అవసరం...

మెరుగైన సమాజస్థాపనకు యువచైతన్యం ఎంతో అవసరమని ప్రముఖ విద్యావేత్త ఎండీ ఆసద్ అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కల్యాణం కృష్ణయ్య, ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కొప్పు నరేష్, లోక్‌సత్తా నేతలు రవిమారుత్, జూపల్లి సత్యనారాయణ్ పాల్గొన్నారు.

### చర్చా వేదిక...

సురాజ్య ఉద్యమం.. అవినీతి రహిత సమాజ సాధన అనే అంశాలపై జయప్రకాష్ నారాయణ్ చర్చావేదిక నిర్వహించారు. ఈకార్యక్రమంలో పలు కళాశాలకు చెందిన యువతీ యువకులు, మేధావులు, పాల్గొని ప్రశ్నలు లేవనెత్తగా జయప్రకాష్ నారాయణ్ వాటికి పరిష్కార సమాధానాలిచ్చారు. రిజర్వేషన్ల అమలుపట్ల అవినీతి వ్యవస్థకు కారణమైన పరిస్థితులు, అక్రమాలకు పాల్పడిన మంత్రులపై ప్రభుత్వ స్పందన తదితర సామాజిక అంశాలపై అడిగిన ప్రశ్నలకు జేపీ సమాధానాలు ఇచ్చారు.

# అందరికీ ఎదిగే అవకాశాల కోసం సురాజ్యం

## శాసనమండలి సభ్యులు డా॥ గేయానంద్

## కదిరిపట్నం లో రౌండ్‌టేబుల్



డబ్బుతో నిమిత్తం లేకుండా పిల్లలందరికీ మంచి ప్రమాణాల విద్య, వైద్య సేవలు అందించడం, యువతకు ఉపాధినిచ్చే నైపుణ్యాలు కల్పించి రైతులకు వ్యవసాయాన్ని లాభసాటి చేయడం సురాజ్య ఉద్యమ లక్ష్యాలని ఎమ్.ఎల్.సి.డాక్టర్ గేయానంద్ అన్నారు. అనంతపురం జిల్లా కదిరిలో జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. లంచాలు లేని ప్రభుత్వ సేవలకోసం అవినీతి రహిత పాలనకోసం దేశంలో లోక్‌పాల్, రాష్ట్రంలో లోకాయుక్త, జిల్లాల్లో అంబుడ్స్‌మన్ వ్యవస్థలు దామాషా పద్ధతి ఎన్నికల్ని ప్రవేశపెట్టాలన్నారు. సుపరిపాలన మన పౌరహక్కుగా నినదించాలన్నారు. సురాజ్యం అసాధ్యమైన దేమీ కాదని మన బడ్జెట్‌లో అవినీతిపాలు అవుతున్న సొమ్మును సరిగ్గా సద్వినియోగం చేస్తే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చన్నారు.

సమావేశంలో ఆయా సంఘాల నాయకులు లక్ష్మణ్‌రెడ్డి, ఓంకార్, ఒన్నూరప్ప, మహమ్మద్‌గౌస్, ఆంజనేయులు, రెడ్డెప్ప, ఇంద్రావతమ్మ, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరులో రౌండ్‌టేబుల్



అవినీతికి చోటు లేని ఉత్తమ సమాజ సాధనే సురాజ్య ఉద్యమ లక్ష్యమని లోక్‌సత్తా నాయకులు బండారు రామ్మోహన్‌రావు తెలిపారు. స్థానిక దాదా ఫంక్షన్ హాలులో స్వరాజ్య ఉద్యమ రౌండ్‌టేబుల్ సమావేశంలో పలువురు నాయకులు హాజరై అవినీతి మూలాలను సమూలంగా నిర్మూలించి నప్పుడే మంచి సమాజం ఏర్పడుతుందని ప్రసంగించారు.

జనచైతన్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ్‌రెడ్డి మాట్లాడుతూ ఓటు వేసేది మనం, పన్నులు కట్టేది మనం. అందుకే ప్రజలే ప్రభువులు - పాలకులు సేవకులే కావాలని

# పరిపాలన సక్రమంగా లేదు

## రాష్ట్ర ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి కాకి మాధవరావు

దేశానికి మూల స్తంభాలైన న్యాయ, శాసన, అధికార వ్యవస్థలు విఫలమవ్వడం దురదృష్టకరమని రాష్ట్ర మాజీ ముఖ్య కార్యదర్శి కాకి మాధవరావు అన్నారు. లోక్‌సత్తా ఉద్యమ సంస్థ ఆధ్వర్యంలో ఎల్‌ఎండీ కాలనీలోని శ్రీచైతన్య పీజీ కళాశాలలో ఏర్పాటు చేసిన 'అవినీతిని వ్యతిరేకిద్దాం-దేశాన్ని ప్రేమిద్దాం అనే చైతన్య కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో పరిపాలన సక్రమంగా లేదన్నారు. రాజకీయ అవినీతి, అక్రమాలకు ఎన్నికల పద్ధతే కారణమన్నారు. పార్టీ ఓట్లు కాకుండా మొత్తం ఓట్ల శాతం ఆధారంగా అసెంబ్లీలో ఆయా పార్టీలకు సీట్లు ఇవ్వాలన్నారు. లోక్‌సత్తా రాష్ట్ర కార్యదర్శి రాజమౌళి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రశ్నించడం నేర్చుకోవాలని కోరారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ బండారి నవీన్ కుమార్ అధ్యక్షత వహించగా కళాశాల చైర్మన్ లక్ష్మారెడ్డి, టెక్నికల్ డైరెక్టర్ జ్ఞానేశ్వర్, ఇంజినీరింగ్ కళాశాల




కరీంనగర్‌లో రౌండ్‌టేబుల్

ప్రిన్సిపాల్ వెంకట్రావు, లోక్‌సత్తా బాధ్యులు వెంకటపతి పటేల్, రాజిరెడ్డి, లెక్చరర్లు, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌లో రౌండ్‌టేబుల్

అవినీతికి వ్యతిరేకంగా చేట్టిన సురాజ్య ఉద్యమంపై డిసెంబర్ 9వ తేది అవినీతి వ్యతిరేక దినం నాటికి కోటి మందికి తమ గొంతు వినిపించాలనే లక్ష్యంగా ఉన్నట్లు మాజీ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కాకి మాధవరావు పేర్కొన్నారు. హుస్నాబాద్‌లోని వీఎల్‌రెడ్డి గార్డెన్‌లో లోక్‌సత్తా ఆధ్వర్యంలో సురాజ్య ఉద్యమంపై జరిగిన చర్చాగోష్టిలో ఆయన మాట్లాడారు. ఎన్నికలలో మచ్చలేని నాయకులను ఎన్నుకోవాలని, ధన ప్రాబల్యాలకు గురికాకుండా ఉండాలని, అవినీతికి వ్యతిరేకంగా పోరాడాలని కోరారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు. ఎన్నికల నేరాలను విచారణకు ప్రత్యేక కోర్టులను ఏర్పాటు చేయాలన్నారు. లోక్‌సత్తా జిల్లా అధ్యక్షుడు టి.రాజమౌళి మాట్లాడుతూ చట్టాలను వినియోగించుకోవాలని, సమాచారహక్కు చట్టం ద్వారా సాధించిన విజయాల గురించి వివరించారు. కార్యక్రమంలో నోముల శ్రీనివాస్‌రెడ్డి, లెంకల రాజిరెడ్డి, లోక్‌సత్తా జిల్లా



ఉపాధ్యక్షుడు పందిల్ల శంకర్, ఎం.మోహన్‌రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు వెంకట్, బీలునాయక్, లింగమూర్తి, శివయ్య విశ్రాంత ఉద్యోగులు, ఉపాధ్యాయులు హాజరుకాగా వివిధ పార్టీల నాయకులు కొత్తపల్లి అశోక్, చిట్టి గోపాల్‌రెడ్డి, తిరుమల, వంగర మల్లేశం, మేకల వీరన్నయాదవ్, రామకృష్ణ, మల్లికార్జునరెడ్డి తదితరులు మాట్లాడారు. మాజీ మంత్రి స్వాతంత్ర్య సమరయోధుడు కొండాలక్ష్మన్ బాపూజీ మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషం మౌనం పాటించారు.

# సురాజ్యఉద్యమం రౌండ్ టేబుల్

## సురాజ్య ఉద్యమ కన్వీనర్ డా॥ జయప్రకాష్ నారాయణ్



### సనత్‌నగర్‌లో రౌండ్‌టేబుల్

ఆనాటి తెల్లదొరలను పారద్రోలడానికి స్వరాజ్యం ఏర్పడగా, దాని ఫలాలు అందరికి సమానంగా అందకపోవడం, వారి స్థానం నల్లదొరలు రాజ్యమేలడం వలన సురాజ్య ఉద్యమానికి శ్రీకారం చూటింది లోక్‌సత్తా. ఇందులో భాగంగా సనత్‌నగర్ నియోజక వర్గంలో నియోజకవర్గ బాధ్యులు హేమ ప్రవీణ్ ఆధ్వర్యంలో లోక్‌సత్తా అధ్యక్షులు డా॥జయప్రకాష్‌నారాయణ్, అన్ని పార్టీల నాయకులు, కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు, స్వచ్ఛందసంస్థల పురప్రముఖులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరు ఈ సురాజ్య ఉ ద్యమ కమిటికి సహకరించాలని, కోటి మందిని దీనిలో భాగస్వామ్యం కావాలని మంచి రాజకీయంలో ప్రతి ఒక్కరు మౌనం వీడి రావాలని జేపీగారు సూచించారు. మన నియోజకవర్గంలో ఉన్న సమస్యలు పరిష్కారం కాకపోవడానికి మన రాజకీయ వ్యవస్థే అని హేమప్రవీన్ అన్నారు దీనిని అందరు కలసి భాగుచేసేందుకు కలిసి కట్టుగా కృషి చేద్దామని అన్నారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ శ్యాంసుందర్‌గౌడ్, కార్పొరేటర్ వెంకటరామ, మాజీ ఎమ్మెల్యే ప్రసూన తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించేతత్వం పెంపొందాలి

## రాష్ట్ర ప్రజా ఉద్యమ ఐక్యవేదిక కన్వీనర్ బి. రామకృష్ణరాజు



### తాడేపల్లిగూడెంలో రౌండ్‌టేబుల్

సురాజ్య ఉద్యమం ద్వారా ప్రజల్లో ప్రశ్నించే తత్వం పెంపొందాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. స్థానిక హౌసింగ్ బోర్డులో అవినీతి అంతం, అందరి అభివృద్ధి కోసం స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రజా ఉద్యమ ఐక్యవేదిక కన్వీనర్ బి. రామకృష్ణరాజు, ముఖ్య అతిధిగా పాల్గొనగా కెకె విశ్వేశ్వరరావు, జంగాడోపాల్, కర్రి రామచంద్రరావు, ప్రత్తి వీరాస్వామి, కర్రి సీతారామయ్య, పి. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల వ్యవస్థలో మార్పురావాలి

## లోక్‌సత్తా నాయకులు పి. రవిమారుత్

ప్రస్తుతం ఉన్న ఎన్నికల వ్యవస్థలో మార్పు రావాలని లోక్‌సత్తా నాయకులు రవి మారుత్ సుచించారు. డీఎన్నార్ కళాశాల లోని డైమండ్ జూబ్లీహాల్‌లో 'సురాజ్య ఉద్యమం' రౌండ్ టేబుల్ జరిగింది. మనం కట్టే పన్నులకు ప్రభుత్వ సేవలు తగిన విధంగా పొందే హక్కు పూర్తిస్థాయిలో అమలుకావాలని పిలుపునిచ్చారు. అవినీతి నిర్మూలనకు కేంద్రంలో లోక్‌పాల్, రాష్ట్రంలో లోకాయుక్త జిల్లాలో అంబుడ్స్‌మన్ వ్యవస్థ రావాలన్నారు. స్థానిక సమస్యలు స్థానికంగానే పరిష్కారించుకొనేల మార్పు రావాలని పేర్కొన్నారు. కార్యక్రమానికి డీఎన్నార్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ యు.రంగరాజు అధ్యక్షత వహించారు. జిల్లా లోక్‌సత్తా నాయకులు జి.జానకి రామరాజు, రాష్ట్ర రైతు కార్యాచరణ సమితి నాయకుడు మంతెన సూర్యనారాయణరాజు, సభ్యుడు మెంటేసోమేశ్వరరావు, డీఎన్నార్ ఇంజినీరింగ్ కళాశాల ఆధ్యాపకురాలు జ్యోతి మాట్లాడారు. లోక్‌సత్తా స్థానిక నాయకులు అల్లూరి సీతారామరాజు, మంతెన కృష్ణంరాజు,



భీమవరంలో రౌండ్‌టేబుల్

ఎన్.భాస్కరరాజు, కె.రవి శంకర్, ఎంఏఅన్సారీ, ముగ్ధ ఆలీ, మంతెన రామలింగరాజు, ఎంఎన్ఎన్‌మూర్తి, పట్టణ ప్రముఖులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అవినీతి రహిత సమాజమే సురాజ్య ఉద్యమ లక్ష్యం

## లోక్‌సత్తా రాష్ట్ర నాయకురాలు యస్. మనోరమ

అవినీతి రహిత సమాజమే సురాజ్య ఉద్యమ లక్ష్యమని లోక్‌సత్తా నాయకులు మనోరమ అన్నారు. స్థానిక ఎన్‌జీవో హోంలో జరిగిన సురాజ్య రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడారు. అవినీతి రహిత పాలన కోసం సురాజ్యం పనిచేస్తుందన్నారు. అలాగే రైతులకు లాభసాటి వ్యవసాయం, మహిళలకు ప్రత్యేక ఆదాయ మార్గాలు, పిల్లలందరికీ మంచి ప్రమాణాలతో కూడిన విద్య, గ్రామాలకు కనీస సౌకర్యాలువంటి అంశాలపై సురాజ్య ఉద్యమం పనిచేస్తుందని తెలిపారు. సురాజ్య ఉద్యమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని కార్యక్రమ సమన్వయకర్త శ్రీకాంత్‌రెడ్డి కోరారు. అనంతరం సురాజ్య ఉద్యమ బద్వేలు పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. లోక్‌సత్తా నాయకులు కొండపల్లి సుభాష్‌కుమార్ అధ్యక్షతన జరిగిన




బద్వేలులో రౌండ్‌టేబుల్

ఈ కార్యక్రమంలో లోక్‌సత్తా నాయకులు గంపా తిరుపతి, బీసీ సంఘం నాయకుడు గురుమూర్తి, శివరామయ్య, సీపీఐ నాయకుడు జకరయ్య, సీపీఎం నాయకుడు వీరశేఖర్, బీజేపీ నాయకుడు వెంకటేశ్వర్లు ప్రసంగించారు.


అవినీతి లేని పాలన కోసం - అందరకీ ఎదిగే అవకాశాల కోసం
సురాజ్య ఉద్యమం
రౌండ్ టేబుల్ సమావేశం
Z.P. Hall , ఖమ్మం.

